క్లుప్తంగా

నూతన భవనాల ప్రారంభం



అంగన్‌వాడీ భవనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే వెంకటేష్

పావగడ: తాలూకాలోని కదిరేహళ్లిలో సుమారు రూ 16.5 లక్షల నిధులతో నిర్మించిన నూతన అంగనవాడీ భవనాన్ని ఎమ్మెల్యే వెంకటేశ్ సోమవారం ప్రారంభించారు. అలాగే వదన కల్‌లోని తిప్పేరుద్రస్వామి దేవాలయం వద్ద రూ.10 లక్షలతో నిర్మించిన నూతన సముదాయ భవనాన్ని ఎమ్మెల్యే తండ్రి, మాజీ మంత్రి వెంకటరమణప్ప ప్రారంభించారు. దొడ్డేన హళ్లిలో రూ రూ.13.9 లక్షల వ్యయంతో నిర్మించిన నూతన పాఠశాల భవనాన్ని ఎమ్మెల్యే వెంకటేశ్ ప్రారంభించారు. వైఎన్ హొసకోటలోని జామియా మసీదులో రూ.20 లక్షల వ్యయంతో నిర్మించిన సముదాయ భవనాన్ని కూడా ఆయన ప్రారంభించారు. అలాగే కాళిదాసనగర్‌లో రూ.20 లక్షల నిధులతో నిర్మించిన నూతన అంగనవాడీ భవనాన్ని ఎమ్మెల్యే వెంకటేశ్ ప్రారంభించారు.

విశ్రాంత ప్రిన్సిపాల్ కన్నుమూత



వెంకటేశులు (ఫైల్)

పావగడ: స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల విశ్రాంత ప్రిన్సిపాల్ వెంకటేశులు (74) అనారోగ్యంతో సోమవారం మృతి చెందారు. ఆయనకు భార్య విజయమ్మ, ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. ఆయన మృతికి పలువురు పట్టణ ప్రముఖులు, కాలేజీ సిబ్బంది సంతాపం తెలిపారు.

దేశ సుస్థిరతకు పాటుపడదాం



ఐక్యత చాటుతున్న నాయకులు

హిందూపురం టౌన్: అన్ని పండుగలను, సామాజిక సేవా కార్యక్రమాలను కుల, మతాలకు అతీతంగా కలిసి మెలిసి జరుపుకుని దేశ సుస్థిరతకు, జాతీయ సమైక్యతకు పాటుపడతామని వక్తలు అన్నారు. సోమవారం పట్టణంలోని హండర్డ్ గ్లోబల్ పాఠశాల వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని హిందూ, ముస్లిం, సిఖ్, సాయీ భాయీ భాయీ నినాదంతో కంచి కామాక్షి కల్యాణ మంటపంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఇస్మాయిల్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలో సామాజిక కార్యక్రమాలు చేపడుతున్న వారిని, కుల సంఘాల నాయకులను, పుర ప్రముఖులను సత్కరించారు. అనంతరం విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అందర్నీ ఆకట్టుకున్నాయి.

పెనుకొండలో పోలీసుల కవాతు



పెనుకొండలో కవాతు నిర్వహిస్తున్న జవాన్లు

పెనుకొండ: సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో పెనుకొండ పట్టణంలో బీఎస్ఎఫ్ జవాన్లు కవాతు నిర్వహించారు. సోమవారం సాయంత్రం డీఎస్పీ బాబీజాన్ సైదా ఆధ్వర్యంలో 85 మంది బీఎస్ఎఫ్ జవాన్లు, స్థానిక పోలీసులు కవాతు నిర్వహించారు. సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో శాంతి భద్రతల పరిరక్షణే ధ్యేయంగా పోలీసులు కవాతు చేశారు. సీఐ యుగంధర్, ఎస్ఐ రాజేష్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

జగనన్నను మళ్లీ సీఎం చేసుకుందాం



వైఎస్సార్‌సీపీ కార్యకర్తలతో మాట్లాడుతున్న చరణ్‌రెడ్డి

సోమందేపల్లి: వచ్చే ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ కష్టపడి పనిచేసి వైఎస్ జగన్‌ను మరోసారి ముఖ్యమంత్రిని చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ నాయకుడు చరణ్‌రెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం ఆయన మండలంలోని బ్రాహ్మణపల్లి, గుడిపల్లి, తుంగోడు, వెలిదడకల, ఈదుళబలాపురం, నడింపల్లి, చల్లాపల్లి, కేతగాని చెరువు, మాగేచెరువు, బ్రహ్మసముద్రం పంచాయతీల్లో పర్యటించారు. పార్టీ నాయకులు, కార్యకర్తలో సమావేశమై వైఎస్సార్‌సీపీ గెలుపునకు కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ నారాయణరెడ్డి, మాజీ కన్వీనర్ వెంకటరత్నం, జెడ్పీటీసీ సభ్యుడు అశోక్, జిల్లా స్టీరింగ్ కమిటీ సభ్యుడు నాగభూషణంరెడ్డి, ఎస్సీ సెల్ నాయకులు కంబాలప్ప, ఈశ్వర్, సర్పంచ్‌లు రామాంజినేయులు, జీలాన్ ఖాన్, మమతా, లలిత, రామక్క, సోము, కిష్టప్ప తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

- మంత్రి ఉషశ్రీ చరణ్

పెనుకొండ/పెనుకొండ రూరల్: పేద కుటుంబాలు సంతోషంగా ఉండాలంటే జగనన్నే మళ్లీ ముఖ్యమంత్రి కావాలని రాష్ట్ర స్త్రీ, శిశు సంక్షేమ శాఖామంత్రి, వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ సమన్వయకర్త ఉషశ్రీచరణ్ పేర్కొన్నారు. సోమవారం పట్టణంలోని 12వ వార్డు ఎగువగడ్డలో కౌన్సిలర్ లావణ్య ఆమె భర్త కిరణ్ ఆధ్వర్యంలో ఆత్మీయ పలకరింపు కార్యక్రమం నిర్వహించారు. అలాగే 1వ వార్డు ఇస్లాపురం గ్రామంలోనూ ఆత్మీయ పలకరింపు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఉషశ్రీచరణ్ ఇంటింటికీ వెళ్లి సంక్షేమం, అభివృద్ధిని వివరించి ఫ్యాన్ గుర్తుకే ఓటు వేయాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే ధ్యేయంగా వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ కుల,మత, పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలను అందిస్తున్నట్లు చెప్పారు. ఇచ్చిన హామీల్లో 99 శాతం పూర్తి చేసిన ఘనత ఒక్క జగనన్నకే దక్కిందన్నారు. దేశంలోనే ఏ రాష్ట్రంలో చేపట్టని సంక్షేమ కార్యక్రమాలను, రాష్ట్రంలో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం చేపట్టిందన్నారు. అందులో భాగంగానే గ్రామీణ క్రీడాకారులను వెలికితీసి జాతీయస్థాయిలో రాణించేలా 'ఆడుదాం ఆంధ్రా' కార్యక్రమం నిర్వహించినట్లు పేర్కొన్నారు. గత ప్రభుత్వాలలో కుల ధ్రువీకరణ పత్రాలు కావాలన్నా కూడా మండల కార్యలయాల చుట్టూ ప్రదక్షిణ చేయాల్సి వచ్చేదని, నేడు జగనన్న సారథ్యంలో సచివాలయాల ద్వారా ఇంటి వద్దకే అన్ని సేవలు అందుతున్నాయని వివరించారు. పేద ప్రజల అభ్యున్నతికి కోసం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టిన జగనన్నను మరోమారు ముఖ్యమంత్రి చేసుకోవాలన్నారు. గతంలో చంద్రబాబు అధికారంలోకి వచ్చిన తర్వాత హామీలను అమలు చేయకుండా ప్రజలను నిలువునా మోసం చేసారని, మరోసారి ఆయనకు ఓటు వేస్తే సంక్షేమ పథకాలకు పాతర వేస్తారన్నారు. ప్రజలు మోసపోకుండా జాగ్రత్తగా ఉండాలన్నారు. కార్యక్రమంలో నగర పంచాయతీ చైర్మన్ ఉమర్‌ఫారూక్‌ఖాన్, వైస్ చైర్మన్ బోయ సునీల్, కన్వీనర్ బోయ నరసింహ, సచివాలయాల కన్వీనర్ రాము, కౌన్సిలర్లు సుధాకరరెడ్డి, తయూబ్, రఘునాథరెడ్డి, కొండలరాయుడు, గుట్టూరు ఆంజనేయులు, జయశంకరరెడ్డి, నాయుడు, శేషాద్రి, శ్రీరాములు, కోఆప్షన్ మెంబర్ నేమతుల్లా, ముహీబా, ఫరీద్, గణేష్, యాసిన్, నాయుడు, శ్యాపురం లక్ష్మీనారాయణ, శంకరరెడ్డి తదితర నాయకులు పాల్గొన్నారు.



ఆత్మీయ పలకరింపు కార్యక్రమంలో సంక్షేమ బ్రోచర్ అందిస్తున్న మంత్రి ఉషశ్రీచరణ్

టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలో చేరిక

సోమందేపల్లి: మండల కేంద్రమైన సోమందేపల్లిలో టీడీపీ నుంచి 250 కుటుంబాలు సోమవారం మంత్రి ఉషశ్రీచరణ్ సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరారు. ఈ సందర్భంగా మంత్రి వారికి కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. వచ్చే ఎన్నికల్లో భారీ మెజార్టీతో వైఎస్సార్‌సీపీని గెలపించాలని కోరారు. భవష్యత్తులో ప్రతి ఒక్కరికి పార్టీలో సముచిత స్థానం ఉంటుందని చెప్పారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు అశోక్, సర్పంచ్ గంగాదేవి, వైస్ సర్పంచ్ వేణు, ఎంపీటీసీ ఈశ్వరయ్య, నాయకులు సాయి, రామాంజి, శ్రీరాములు, ఆదినారాయణరెడ్డి, శ్రీకాంత్, గంగాదర్ తదితరులు పాల్గొన్నారు.

రొద్దం: మండలంలోని కంబాలపల్లి గ్రామ పంచాయతీ బీదానిపల్లికి చెందిన పలు టీడీపీ కుటుంబాలు వైఎస్సార్‌సీపీ తీర్థం పుచ్చుకున్నాయి. సోమవారం మంత్రి ఉషశ్రీచరణ్ సమక్షంలో వారంతా వైఎస్సార్‌సీపీ కండువా వేసుకున్నారు. పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికీ పార్టీ అండగా ఉంటుందని మంత్రి పేర్కొన్నారు. అందరం సమష్టిగా పనిచేసి పెనుకొండ కోటపై మరోమారు వైఎస్సార్‌సీపీ జెండా ఎగరేద్దామన్నారు. పార్టీలో చేరిన వారిలో కురుబ అంజినప్ప, కురుబ మిట్టన్న, కురుబ శివన్న, ఈడిగ మోహన్, ఈడిగ రామాంజినేయులు, చాకిల నాగేంద్ర తదితరులు ఉన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యుడు రమేష్, సచివాలయ కన్వీనర్ నరసింహారెడ్డి, ప్రభాకర్, రాజప్ప, ఓబన్న, నారాయణ, అశ్వర్థప్ప, సానిపల్లి సర్పంచ్ పరమేష్ తదితరులు పాల్గొన్నారు.



సోమందేపల్లి : వైఎస్సార్‌సీపీలోకి చేరిన వారితో మంత్రి ఉషశ్రీ చరణ్



రొద్దం: కండువా వేసి టీడీపీ కార్యకర్తలను పార్టీలోకి ఆహ్వానిస్తున్న మంత్రి ఉషశ్రీచరణ్

వైఎస్సార్‌సీపీ గెలుపే లక్ష్యం



పార్టీలోకి ఆహ్వానిస్తున్న వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త ఈరలక్కప్ప

- వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త ఈరలక్కప్ప

గుడిబండ: మండల కేంద్రంలో మేము సిద్ధం- మా పోలింగ్ బూత్ సిద్ధం అనే కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ప్రతి గ్రామ పంచాయతీకి సంబంధించిన మండల బూత్ కమిటీ సభ్యులు, గృహ సారథులు, వలంటీర్లు, కార్యకర్తలతో ప్రత్యేకంగా నియోజక సమన్వయకర్త ఈరలక్కప్ప సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వైఎస్సార్‌సీపీ కార్యకర్తలకు, నాయకులకు దిశా నిర్దేశించారు. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ గెలుపే లక్ష్యంగా సమష్టిగా పనిచేయాలన్నారు. ప్రచారానికి సంబంధించిన సామగ్రిని బూత్ కమిటీ కన్వీనర్లకు, కార్యకర్తలకు అందజేశారు. వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యదర్శి శివకుమార్, సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీలోకి చేరిక

గుడిబండ: మండల పరిధిలోని ఆచార్యపాళ్యం గ్రామానికి చెందిన మోరబాగల్ మాజీ ఎంపీటీసీ సభ్యుడు నాగరాజు అనుచరులతో పాటు పది కుటుంబాలు సోమవారం వైఎస్సార్‌సీపీలోకి చేరారు. వారికి వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త ఈరలక్కప్ప కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఈరలక్కప్ప మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై, జగనన్న పాలన నచ్చి టీడీపీకి చెందిన కార్యకర్తలు భారీగా వైఎస్సార్‌సీపీలో చేరుతున్నారన్నారు. అలాగే గుడిబండ గ్రామానికి చెందిన లక్ష్మీ హోటల్ యజమాని నాగేంద్ర టీడీపీని వీడి వైఎస్సార్‌సీపీలోకి చేరారు. ఆయనకు జిల్లా కార్యదర్శి శివకుమార్ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. మాజీ సర్పంచ్ నాగరాజు గుప్తా, సిద్దేష్, డీలర్ పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

చర్చీల్లో ప్రత్యేక ప్రార్థనలు

మడకశిర: పట్టణంలోని వివిధ చర్చిలను ఆదివారం రాత్రి వైఎస్సార్‌సీపీ హిందూపురం పార్లమెంట్ సమన్వయకర్త శాంతమ్మ, నియోజకవర్గ సమన్వయకర్త ఈరలక్కప్ప సందర్శించారు. ఈ సందర్భంగా వారు ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే వైటీ ప్రభాకర్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శులు గోవర్ధన్‌రెడ్డి, రవిశేఖర్‌రెడ్డి, రంగేగౌడ్, పట్టణ కన్వీనర్ పుట్టకామప్ప, జెడ్పీటీసీ సభ్యులు భూతరాజు, సరోజమ్మ తదితరులు పాల్గొన్నారు.



ప్రార్థనల్లో పాల్గొన్న వైఎస్సార్‌సీపీ సమన్వయకర్తలు శాంతమ్మ, ఈరలక్కప్ప

తాగునీటి సమస్య రాకుండా చర్యలు

హిందూపురం: వేసవిలో తాగునీటి ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కౌన్సిలర్లు కోరారు. హిందూపురం మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశం చైర్‌పర్సన్ ఇంద్రజ అధ్యక్షతన జరిగింది. మున్సిపల్ పరిధిలోని పలు అంశాలపై చర్చించారు. సమావేశంలో కౌన్సిలర్ ఆసీఫ్‌వుల్లా మాట్లాడుతూ తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా గొల్లపల్లి రిజర్వాయర్ నీటి సరఫరాతో పాటు పీఏబీఆర్ నీటిని కూడా వినియోగించడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. లేకపోతే వేసవిలో చాలా ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. అప్రూవల్ లేకుండా 7వవార్డులో నిర్మాణాలు జరిగిపోతున్నాయని, ఇలా పట్టణంలో చాలానే ఉన్నాయని వాటిపై ఎలాంటి చర్యలు తీసుకోవడంలేదని కౌన్సిలర్ నసిరాభాను తెలిపారు. ఆర్‌పీజీటీ రోడ్డులో ప్రభుత్వ స్థలంలో ప్రైవేటు వ్యక్తులు షెడ్డు వేసి నిర్మాణాలు చేసుకుని స్థలాలు ఆక్రమిస్తున్నా ఎందుకు చర్యలు తీసుకోవడంలేదని ప్రశ్నించారు. మున్సిపల్ స్థలాల్లో ప్రైవేటు వ్యక్తులు ఏర్పాటు చేసిన దుకాణాలపై వివరణ ఇవ్వాలని కౌన్సిలర్లు డిమాండ్ చేశారు. వర్కర్లకు పెంచిన వేతనాలు సాధారణ నిధుల నుంచి చెల్లించడానికి కౌన్సిల్ ఆమోదం తెలిపింది. పరిగి బస్టాండ్ షాపింగ్ కాంప్లెక్స్‌లో 41 దుకాణాల గదులకు లీజు ముగియడంతో పెరిగిన అద్దెతో పాత లీజుదారులే చెల్లించేందుకు ముందుకు రావడంతో సభ్యులందరూ చర్చించి ఆమోదించారు. రైల్వే ఫీడర్ రోడ్డు, పట్టణంలోని రోడ్ల అభివృద్ధి కోసం నిధుల విడుదలకు సమావేశంలో ఆమోదం తెలిపారు.



హిందూపురం కౌన్సిల్ సమావేశం జరుగుతున్న దృశ్యం

బాడీబిల్డింగ్‌లో 'పురం' యువకుల ప్రతిభ

హిందూపురం టౌన్: బాడీబిల్డింగ్ పోటీల్లో హిందూపురానికి చెందిన క్రీడాకారులు ఉత్తమ ప్రతిభ కనబరిచి విజేతలుగా నిలిచారు. కడపలోని నబ్బా అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి కడప కళాక్షేత్రంలో బాడీ బిల్డింగ్, మెన్ ఫిజిక్ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణానికి చెందిన షబ్బీర్ మెన్ ఫిజిక్‌లో మొదటి స్థానం, అలాగే బాడీ బిల్డింగ్ 60 కేజీల కేటగిరిలో మొదటి స్థానం సాధించి గోల్డ్ మెడల్, ప్రశంసాపత్రం అందుకున్నారు. అలాగే మంజు బాడీ బిల్డింగ్ 65 కేజీల కేటగిరిలో మెదటి స్థానం సాధించి గోల్డ్‌మెడల్ అందుకున్నారు. ఇమ్రాన్ బాడీ బిల్డింగ్‌లో రెండో స్థానం, హర్ష మూడో స్థానం, నూర్ మూడో స్థానం కైవసం చేసుకున్నారు. ప్రతిభ చాటిన వారికి డిప్యూటీ సీఎం అంజాద్ బాషా, ఎంపీ అవినాష్‌రెడ్డి, నబ్బా రాష్ట్ర అధ్యక్షుడు ఆనంద్‌కుమార్, రాష్ట్ర జనరల్ సెక్రటరీ న్యామతుల్లా చేతుల మీదుగా బహుమతులు అందుకున్నారు.



బాడీబిల్డింగ్‌లో మొదటి స్థానం సాధించిన షబ్బీర్‌ను సత్కరిస్తున్న దృశ్యం

ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం

హిందూపురం టౌన్: మహిళలు హక్కుల సాధనే లక్ష్యంగా ముందుకు సాగాలని శ్రామిక మహిళా సంఘం జిల్లా కన్వీనర్ దిల్షాద్, వైద్యురాలు నాగ సింధు అన్నారు. సోమవారం పట్టణంలోని వాసవీ ధర్మశాలలో సీఐటీయూ, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో అంగన్‌వాడీ యూనియన్ కార్యదర్శి లావణ్య అధ్యక్షతన అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎంతో మంది చేసిన పోరాటాల ఫలితంగా అన్ని దేశాల్లో మహిళలకు కొన్ని హక్కులు లభించాయన్నారు. నేటికీ మహిళలు అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారని, అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని స్ఫూర్తిగా తీసుకుని మహిళలు హక్కుల కోసం పోరాటాలను సాగించాలన్నారు. అనంతరం వివిధ ఆటలను నిర్వహించారు. విజేతలకు దివ్య చారిటబుల్ ట్రస్ట్ వేణుగోపాల్‌రావు బహుమతులను ప్రదానం చేశారు. మహిళా నాయకురాలు రజని, ఆశా సెక్రటరీ మమత, దివ్య చారిటబుల్ ట్రస్ట్ వేణుగోపాల్‌రావు, కేవీపీఎస్ నాయకురాలు జ్యోతి, సీఐటీయూ జిల్లా అధ్యక్షులు శ్రీనివాసులు, సాంబ శివలు పాల్గొన్నారు.



నాయకురాలిని సత్కరిస్తున్న యూనియన్ సభ్యులు

ఘనంగా కరిబసవేశ్వర స్వామి రథోత్సవం

మడకశిరరూరల్: మండల పరిధిలోని ఆమిదాలగొంది గ్రామంలో మహా శివరాత్రి వేడుకలను పురస్కరించుకుని సోమవారం గురు కరిబసవేశ్వర స్వామి రథోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఉదయం ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అర్చకులు దుర్గమ్మ ఆధ్వర్యంలో కరిబసవేశ్వరస్వామి విగ్రహాదాతలు శకుంతల, వెంకటరామిరెడ్డి సమక్షంలో రథోత్సవాన్ని నిర్వహించారు. భక్తులు పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు.



రథోత్సవం నిర్వహిస్తున్న దృశ్యం

జోరుగా ఇంటింటి ప్రచారం

అగళి/రొళ్ల: వైఎస్సార్‌సీపీ మండలస్థాయి నాయకుల ఆధ్వర్యంలో అగళి, రొళ్ల మండలాల్లో ఇంటింటి ప్రచారాన్ని ముమ్మరం చేశారు. అగళిలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ స్టూడియో శ్రీనివాస్, జేసీఎస్ కన్వీనర్ మహేంద్రప్ప, రొళ్ల మండలంలో జేసీఎస్ మండల కన్వీనర్ లోకేష్, కాకి సర్పంచ్ లక్ష్మమ్మ, వైస్ సర్పంచ్ రాజు, ఎంపీటీసీ లక్ష్మీ, నాయకుడు యరగుంటప్ప తదితరులు ఆధ్వర్యంలో వైఎస్సార్‌సీపీ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అలాగే అగళి, పీ బ్యాడగేర, హెచ్‌డీ హళ్లి, కరిదాసన్నపల్లి , గ్రామాల్లో 'మేము సిద్ధం - మా బూత్ సిద్ధం' కార్యక్రమాన్ని నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ గెలుపే ధ్యేయంగా కార్యకర్తలు, అభిమానులు పనిచేయాలని సూచించారు.

నేడు చరణ్‌రెడ్డి పర్యటన

పరిగి: మంత్రి ఉషశ్రీచరణ్ భర్త, వైఎస్సార్‌సీపీ నేత చరణ్‌రెడ్డి మంగళవారం మండలంలో పర్యటిస్తారని వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ నరసింహమూర్తి తెలిపారు. ఆత్మీయ పలకరింపు కార్యక్రమంలో భాగంగా బీచిగానిపల్లి, శీగిపల్లి, పైడేటి, విట్లాపల్లి, పి. నరసాపురం, శిరేకోళం, హొన్నంపల్లి, ఎర్రగుంట, కాసనకోట, కొడిగెనహళ్ళి. మోదా, శ్రీరంగరాజుపల్లి, పరిగిల్లో పర్యటిస్తారన్నారు.

ఇంటర్ పరీక్షా కేంద్రం తనిఖీ

రొద్దం: మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరుగుతున్న ఇంటర్ పరీక్షలను సోమవారం స్క్వాడ్ సంజిత్‌నాయక్ తనిఖీ చేశారు. పరీక్ష రాస్తున్న విద్యార్థులకు ఎక్కడా అసౌకర్యం లేకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని సిబ్బందికి సూచించారు. 66 మంది విద్యార్థులు పరీక్షలు రాయల్సి ఉండగా ఇద్దరు గైర్హాజరు అయినట్లు ప్రిన్సిపాల్ విజయలక్ష్మిబాయి తెలిపారు.

నేడు బడ్జెట్ సమావేశం

పెనుకొండ: పట్టణంలోని నగర పంచాయతీ కార్యాలయంలో మంగళవారం ఉదయం 11 గంటలకు బడ్జెట్ సమావేశం నిర్వహిస్తున్నట్లు కమిషనర్ వంశీకృష్ణ భార్గవ్ తెలిపారు. నగర పంచాయతీ చైర్మన్ ఉమర్‌ఫారూక్‌ఖాన్ ఆధ్వర్యంలో జరిగే ఈ సమావేశంలో కౌన్సిలర్లు తప్పక హాజరుకావాలని కోరారు.

16న జాతీయ లోక్ అదాలత్

మడకశిరరూరల్: స్థానిక కోర్టు హాల్‌లో ఈనెల 16న జాతీయ లోక్ అదాలత్ నిర్వహిస్తున్నట్లు స్థానిక జూనియర్ సివిల్ జడ్జి ఆర్ అశోక్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. రాజీకి అవకాశం ఉన్న కేసులను కక్షిదారులే పరిష్కరించుకోవాలని సూచించారు. కేసులున్న వారు లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలన్నారు.

రోజూ సహరీ, ఇఫ్తార్ విందు

పెనుకొండ: రంజాన్ ఉపవాసం దీక్షల నేపథ్యంలో పట్టణంలోని తన నివాసం వద్ద రోజూ సహరీ, ఇఫ్తార్ విందు ఏర్పాటు చేసినట్లు బాబయ్య దర్గా పీఠాధిపతి తాజ్‌బాబా తెలిపారు. 30 రోజుల పాటు భోజన వసతి కల్పిస్తున్నట్లు చెప్పారు. రంజాన్ ఉపవాసం ఉన్న వారు ఉదయం సహరి, సాయంత్రం ఇఫ్తార్ విందును సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

వైఎస్సార్‌సీపీ నాయకుడికి పరామర్శ

సోమందేపల్లి: మండలంలోని చల్లాపల్లికి చెందిన వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు సత్యనారాయణరెడ్డిని మంత్రి ఉషశ్రీచరణ్ భర్త, వైఎస్సార్‌సీపీ నాయకుడు చరణ్‌రెడ్డి సోమవారం పరామర్శించారు. అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స అనంతరం సత్యనారాయణరెడ్డి ఇంట్లో విశ్రాంతి తీసుకుంటున్నారు. విషయం తెలుసుకొని చరణ్‌రెడ్డి ఆయన యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు.

సంక్షిప్త సమాచారం

14న సుంకం వసూలుకు వేలం

మడకశిర: మడకశిర మున్సిపాలిటీ పరిధిలోని వారపు సంత, బస్టాండ్, ఖాళీ స్థలం సుంకం వసూలుకు ఈ నెల 14న ఉదయం 11 గంటలకు మున్సిపల్ కార్యాలయంలో బహిరంగ వేలం పాట నిర్వహిస్తున్నట్లు కమిషనర్ రంగస్వామి ఓ ప్రకటనలో తెలిపారు. అలాగే చింత చెట్ల ఫలసాయాన్ని కూడా వేలం వేయనున్నట్లు పేర్కొన్నారు.

ఆటో డ్రైవర్ అదృశ్యం



రాఘవేంద్ర

పావగడ: పట్టణంలోని శాంతి నగర్‌కు చెందిన ఆటో డ్రైవర్ రాఘవేంద్ర (42) అదృశ్యమైనట్లు సీఐ సురేశ్ తెలిపారు. ఈ మేరకు అతని భార్య ఆశా ఫిర్యాదు చేశారన్నారు. ఈ నెల 8న శుక్రవారం ఇంటిలో నుంచి బయటకు వెళ్లిన రాఘవేంద్ర మళ్లీ ఇంటికి తిరిగిరాలేదన్నారు. రాఘవేంద్ర, ఆశా దంపతులకు కుమార్తె, కుమారుడు ఉన్నారు.

త్రుటిలో తప్పిన ప్రమాదం

అమరాపురం: మండలంలోని వీరాపురం రోడ్డులో త్రుటిలో ప్రమాదం తప్పింది. అమరాపురం గ్రామానికి చెందిన సుచ్చా అనే వ్యక్తి ఐచర్ వాహనంలో కర్ణాటక రాష్ట్రం హొసకెర గ్రామానికి వెళ్లాడు. సోమవారం సాయంత్రం తిరుగు ప్రయాణంలో అమరాపురానికి వస్తుండగా వీరాపురం రోడ్డులోని బండెప్ప పొలం వద్ద ఐచర్ అదుపు తప్పి బోల్తా పడింది. అయితే డ్రైవర్‌కు గాయాలేమి కాకపోవడంతో ప్రమాదం తప్పింది.

పనులు వేగవంతం చేయండి



విద్యార్థులతో మాట్లాడుతున్న ఎంఈఓ శ్రీధర్

రొళ్ల: ప్రభుత్వ పాఠశాలలో చేపట్టిన నాడు-నేడు రెండో దశ పనులను వేగవంతం చేయాలని ఎంఈఓ శ్రీధర్ పేర్కొన్నారు. సోమవారం మధ్యాహ్నం రొళ్ల జెడ్పీహెచ్ఎస్, నసేపల్లి ప్రాథమిక పాఠశాలను ఆయన సందర్శించారు. ఆయా పాఠశాలల్లో రికార్డులు తనిఖీ చేసి విద్యార్థుల హాజరు శాతాన్ని అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా ఆయా పాఠశాలల్లో జరుగుతున్న ఎఫ్ఏ-4 పరీక్షల పర్యవేక్షించారు.

నేడు వైఎస్సార్‌సీపీ ఆవిర్భావ దినోత్సవం

మడకశిర: పట్టణంలోని వైఎస్సార్ సర్కిల్‌లో మంగళవారం ఉదయం 10 గంటలకు జరిగే వైఎస్సార్‌సీపీ ఆవిర్భావ దినోత్సవాన్ని పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని ఆ పార్టీ పట్టణ కన్వీనర్ పుట్టకామప్ప, జెడ్పీటీసీ సభ్యురాలు సరోజమ్మ కోరారు. ఈ సందర్భంగా వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పించి కేక్ కట్ చేయనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ సమన్వయకర్త ఈరలక్కప్ప తదితరులు పాల్గొంటారని తెలిపారు.

ఉప్పు వినియోగంపై అవగాహన

గోరంట్ల: అయోడిన్ కలిగిన ఉప్పు వాడకంపై మండల పరిధిలోని పాలసముద్రం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం విద్యార్థులకు డాక్టర్ శృతి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎంపీహెచ్ఓ రమణ, వైద్యా సిబ్బంది పాల్గొన్నారు.



నిర్మానుష్యంగా ఉన్న బాలాజీ సర్కిల్



నిత్యం రద్దీగా ఉండే రైల్వేరోడ్డు వెలవెలబోతున్న దృశ్యం



పట్టణ ప్రధాన కూడలి గురునాథ్ సర్కిల్‌లో ఇలా..

భానుడి భగ భగ

హిందూపురం టౌన్: ఎండాకాలం మొదట్లోనే ఎండలు తారెత్తిస్తున్నాయి. సూర్యుడి దెబ్బకు పట్టణ ప్రజలు ఉదయం 11 దాటితేనే బయట రావడానికే జంకుతున్నారు. ఎండ నుంచి ఉపశమనం పొందేందుకు పాట్లు పడుతున్నారు. హిందూపురంలో గత వారం రోజులుగా ఉష్ణోగ్రతలు 37 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి.



ఎండ వేడిమికి పుచ్చకాయ తింటున్న ప్రజలు